ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 4
జనవరి 2025



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ట్రస్మా ప్రతినిధులు

- ట్రస్మా జనరల్ బాడీ సమావేశానికి రావాలని ఆహ్వానం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక ఆహ్వానం: ట్రస్మా
- మంత్రులకు... పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ కు కూడా ఆహ్వానం పలికిన ట్రస్మా
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ ... పీసీసీ చీఫ్ మహేష్ కుమార్
- జనరల్ బాడీ తేదీని త్వరలో ప్రకటించనున్న ట్రస్మా
- హెూంశాఖ సెక్రటరీ రవి గుప్తా తో బడ్జెట్ స్కూల్స్ భద్రతపై చర్చ
- విద్యాశాఖ శ్రీధర్ తో విద్యా ప్రణాళికలపై చర్చించిన ప్రతినిధులు



హైదరాబాద్, జనవరి 3 (రోమింగ్ న్యూస్): తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధి బృందం శుక్రవారం సచివాలయంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని కలిశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి లను కూడా కలిసి జనరల్ బాడీ కి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేశ్ రావు, కోశాధికారి పీ. రాఘవేంద్ర రెడ్డి, ఎన్నికల కమిషన్ చైర్మన్ నారాయణ రెడ్డి, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, సతీష్, ప్రభాకర్ రెడ్డి, గుల్షన్ మరియు రాజేష్ పాల్గొన్నారు. సందర్భంగా విద్యా రంగంలో నాణ్యతను మెరుగుపరచడం, పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన విధానాలను రూపొందించడం వంటి ముఖ్య అంశాలు సీఎం తో చర్చించారు.



## జనరల్ బాడీ సభకు రావాలని సీఎంకు ఆహ్వానం

ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించే జనరల్ బాడీ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ట్రస్మా ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందిం చారు. త్వరలో జనరల్ బాడీని వేలాదిమంది ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లతో నిర్వహించనున్న విషయాన్ని సీఎంకు, మంత్రులకు, పీసీసీ ప్రెసిడెంట్ కు ట్రస్మా ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్ వివరించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్ మాట్లాడుతూ, "తెలంగాణ విద్యారంగం భవిష్యత్తు దిశగా కీలక నిర్ణయాలు తీసుకోవడంలో ఈ చర్చ చారిత్రాత్మకమైనదని" అభిప్రాయపడ్డారు. ట్రస్మా రాష్ట్రంలోని విద్యా స్థాయిని మెరుగుపరచేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని చెప్పారు.

## పలువురు ఉన్నతాధికారులను కలిసిన ట్రస్మా ప్రతినిధులు

విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎన్. శ్రీధర్ మరియు సాంకేతిక విద్య కమిషనర్ దేవసేనలను కూడా కలిశారు.

## హెూంశాఖ సెక్రటరీ రవి గుప్తా తో బడ్జెట్ స్కూల్స్ భద్రతపై చర్చ

ప్రైవేట్ స్కూల్స్ పై అసాంఘీక శక్తులు ఇష్టారాజ్యంగా దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని హెూం శాఖ సెక్రెటరీ రవిగుప్తాతో ట్రస్మా ప్రతినిధి బృందం చర్చించింది. ఈ సందర్భంగా రవిగుప్తాకు బడ్జెట్ ప్రైవేట్ స్కూల్ చేస్తున్న విద్యా సేవను గురించి కూడా వివరించారు. తప్పకుండా ఖచ్చితమైన భద్రతను బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ కు అందజేస్తామని ఈ సందర్భంగా రవిగుప్తా హామీ ఇచ్చారు. విద్యా శాఖ కార్యదర్శి శ్రీధర్ తో జరిగిన చర్చల్లో విద్యాభివృద్ధిపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో విద్యా నాణ్యతను మెరుగుపరచడం, విద్యా సంస్థలు మరియు విద్యా బోధకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం...విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.







ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 4
జనవరి 2025






# గుట్టలో అమ్మవారికి ఊంజల్ సేవ



యాదగిరిగుట్ట రోమింగ్ న్యూస్:
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన శుక్రవారం అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారిని వజ్రవైఢూర్యాలతో అలంకరణ చేసి పట్టు వస్త్రాలు ధరింపజేసి పల్లకిపై అధిష్టింపజేసారు. అనంతరం తిరువీధులలో అమ్మవారిని ఆమె వైభవాన్ని కొనియాడుతూ అర్చకులు... వేద పండితుల వేద ఘోషలో తిరువీధి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ అధికారులు ముందు వరుసలో నడుస్తుండగా సేవ కొనసాగింది. సుప్రభాత సేవతో శ్రీవారి కైంకర్యాలు మొదలయ్యాయి. అనంతరం స్వామి వారికి నిజాభిషేకం నిర్వహించారు. సహస్రనామార్చన, సుదర్శన నరసింహం హోమము, నిత్య కళ్యాణం జరిగాయి. సాయంత్రం జరిగిన జోడు సేవలు శయనింపు సేవలతో స్వామివారి కైంకర్యాలు ముగిశాయి. ప్రతి సేవలోను భక్తులు పాల్గొని తరించారు.

ఆయా కార్యక్రమాల్లో దేవస్థానం ఈవో ఎన్. భాస్కరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దోర్భల భాస్కర శర్మ, ఏఈఓ లు వేముల రామ్మోహన్, గజవెల్లి రఘు, జూశెట్టి కృష్ణ, పర్యవేక్షకులు రాజన్ బాబు, వేముల వెంకట్, జటావత్ శంకర్ నాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.






**శ్రీస్వామి వారి ఆదాయము**
రూ. 22,87,201
శ్రీ స్వామి వారికి 730 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

కళ్యాణ కట్ట 36,500/-
ప్రధాన బుకింగ్ 94,450 /-
కైంకర్యములు4,502/-
సుప్రభాతం 3,600/-
బ్రేక్ దర్శనం 1,43,100/-
వ్రతాలు 36,800/-
వాహన పూజలు 10,500/-
%ఎ్రూ% దర్శనం 2,10,000/-
,ప్రచారశాఖ 59,850/-
పాతగుట్ట 10,170/-
కొండపైకి వాహన ప్రవేశం 3,00,000/-
యాదఋషి నిలయం 53,930/-
సువర్ణ పుష్పార్చన 62,948/-
శివాలయం 10,450/-
శాశ్వత పూజలు Nill/-
పుష్కరిణ 800/-
ప్రసాదవిక్రయం 7,79,360/-
లాకర్స్ 240/-
అన్నదానం 9,134/-
విమాన గోపురం 2,60,867/-
లీజెస్ 2,00,000/-

# అయ్యు బాబోయ్ మళ్లీ కరోనా రానుందా?

**అంతకంటే డేంజర్**
**హెచ్. ఎం. పి. వి. వైరస్ అంట**
**చైనా జపాన్ దేశాల్లో విస్తరిస్తున్న వైరస్**
**మళ్లీ లాక్ డౌన్??**
**ఇండియాలో ముందు జాగ్రత్తలు తప్పనిసరి**



జనగామ, జనవరి 3: (రోమింగ్ న్యూస్) : ప్రస్తుతం చైనా జపాన్ దేశాలలో విజృంభిస్తున్న హెచ్ ఎం పి వి అనే కొత్త వైరస్ ప్రభావంతో పెద్ద సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురవుతూ ఆస్పత్రుల పాలవుతున్నారు. ఈ క్రమంలో ఈ వైరస్ మన దేశానికి కూడా వ్యాపిస్తుంది ఏమో అనుకుంటూ ప్రజల్లో ఆందోళన కనిపిస్తుంది. కేంద్ర ప్రభుత్వం వారు, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వైరస్ పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తూ వైద్య శాఖలను ఇతర అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలంతా అనారోగ్యానికి గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు చేతులను శుభ్రం చేసుకుంటూ అపరిశుభ్రమైన వాతావరణానికి దూరంగా ఉండాలని, ఏ మాత్రం శ్వాసకోశ ఇబ్బందులు గాని దగ్గు తుమ్ములు ఉంటే వెంటనే వైద్య చికిత్సలు తీసుకోవాలని సొంత వైద్యాలు పనికిరావని వైద్యులు చెబుతున్నారు. అసలు ఈ వైరస్ ఏంటి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి అని వార్తల్లో వస్తున్న విషయాలను, సూచనలను జనగామ జిల్లా ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారు. డాక్టర్లు వైద్యులు చెబుతున్న ప్రకారం మళ్లీ మాస్కులు ధరిస్తే ఎందుకైనా మంచిది అంటూ ఆరోగ్యకరమైన భోజన అలవాట్లు చేసుకోవాలని చెడు అలవాటులకు దూరంగా ఉండాలని ఇమ్యూనిటీ శక్తిని పెంచుకునే విధంగా

వ్యాయామాలు ప్రాణమాలు చేయాలని గతంలో కరోనా సమయంలో తీసుకున్న అన్ని జాగ్రత్తలను తీసుకుంటే ఎందుకైనా మంచిది అంటూ పలువురు విశ్లేషకులు, వైద్యులు సూచిస్తున్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా దగ్గు జలుబు తుమ్ములు ఉన్నవారు వారి టవల్సు, సబ్బులు మరొకరు వాడకూడదని, ఇతరుల నుండి దూరంగా ఉంటే మంచిది అంటూ కేంద్ర ప్రభుత్వం వైద్య శాఖ ద్వారా సూచనలను చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన ఆదేశాల ప్రకారం వైద్య పరంగా ఆరోగ్యపరంగా ఎన్ని రకాల ముందు జాగ్రత్తలు తీసుకుంటే అంత మంచిది అంటూ పేర్కొంటున్నారు. గతంలో కరోనా సమయంలో 2019 నుండి 2022 వరకు

ఒకటి రెండు మూడు దశలలో స్థాపించిన కరుణ వ్యాధి వల్ల జరిగిన ఇబ్బందులు మరణాలు భయంకర సంఘటనలను పలువురు గుర్తు చేసుకుంటూ మళ్లీ అలాంటి గడ్డు పరిస్థితులు రాకూడదు అంటూ చర్చించుకుంటున్నారు . ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు గర్భిణీలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని కాళ్లకు ఎలాంటి గాయం జరిగిన వెంటనే చికిత్స తీసుకొని ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటించాలని తద్వారా ఈ కొత్తరకం వైరస్ శరీరంలోకి వ్యాపించకుండా ఉంటుందని, డాక్టర్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు.ఏది ఏమైనా విచ్చలవిడి జీవితానికి స్వస్తి పలికి క్రమశిక్షణ తగిన వ్యాయామం ఆరోగ్యకరమైన భోజనం ఇలాంటి మంచి అలవాట్లను చేసుకుంటూ భయభ్రాంతులకు గురికాకుండా ఉండాల్సిన అవసరం ఉంది. ఏ చిన్న అనారోగ్యం వచ్చిన, దగ్గు జలుబు శ్వాస శ్వాస కోశ సంబంధమైన అస్వస్థతకు గురైతే, శరీరంలో మార్పులు వస్తే వెంటనే డాక్టర్లను సంప్రదిస్తే మంచిది అంటూ వైద్యశాఖ విశ్లేషకులు సూచిస్తున్నారు. కరోనా సమయంలో తీసుకున్న అన్ని జాగ్రత్తలు ఇప్పటి నుండే పాటిస్తే ముందు జాగ్రత్తగా అన్ని విధాల మంచిది అంటూ పెద్దలు చెబుతున్నారు

## కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన బండ చిరుమర్తి



నకిరేకల్ : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ని తన నివాసంలో కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు వారిలో నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వున్నారు కేటీఆర్ సైతం శుభాకాంక్షలు తెలిపి 2025లో ప్రజా సేవలో మరింత నిమగ్నం కావాలని కోరారు.

## విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

చౌటుప్పల్, రోమింగ్ న్యూస్: తరతరాల చీకటిని తరిమికొట్టి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు విపంచి ఫౌండేషన్ - తెలంగాణ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని వివేకానంద కోచింగ్ సెంటర్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం - సమ సమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రాత్మకమని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత నకిరేకంటి సతీష్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందం పబ్బతి సిద్ధార్థ, టి.మానస, అమీషా, ముశం నిఖిత పాల్గొన్నారు.

# మదన్ మోహన్ సహకారంతో 100 పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ పూర్తి

## వృద్ధాశ్రమంలో సోలార్ ప్లాంట్ ప్రారంభం

నకిరేకల్ : ధాతల సహకారంతో రూ.2 లక్షల వ్యయంతో నకిరేకల్ మండలం తాటికల్ గ్రామ పరిధిలోని వృద్ధాశ్రమంలో సోలార్ ప్లాంట్ ప్రారంభించినట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు హాజరై ఆయా కార్యక్రమాలను ప్రారంభించారు ధాతలు వీరవెల్లి శ్రీహరి, కోడే సతీష్ కుమార్, తీగల మోహన్ రావు, ఏ. రాఘవరెడ్డి, డా.బాలయ్య, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, రేపాల మదన్మోహన్, సోమిరెడ్డి, కృష్ణారెడ్డి లను ఈ సందర్భంగా సన్మానించారు. రేపాల మదన్ మోహన్ సహకారంతో పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ లయన్స్ క్లబ్ డిస్టిక్ చైర్పర్సన్ యూత్ ఎంపవర్మెంట్ ట్రైనర్ రేపాల మదన్ మోహన్ నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాలోని పలు పాఠశాలలకు వందమందికి ఉచితంగా స్పోర్ట్స్ కిట్స్ కార్యక్రమాన్ని చేపట్టారు అందులో భాగంగా




నకిరేకల్ , జూనియర్, డిగ్రీ కళాశాల శాలిగౌరారం మండలం మాదారం విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు అందజేశారు నేటితో 100 పాఠశాలలకు కిట్స్ అందించే కార్యక్రమం పూర్తయింది అన్నారు ఈ కార్యక్రమంలో యారాల ప్రభాకర్ రెడ్డి , డా .వై.మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, రేపాల మదన్మోహన్, కందాల పాపిరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు ప్రకాష్ రావు ఎన్ .రామ్మోహన్ రావు, వై .యాదగిరి రెడ్డి, కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎన్ .సూర్యచంద్రరావు, ఎన్ .రమాదేవి, పద్మజ, రఘునమ్మ, యాదిగిరి రెడ్డి శివకోటి తదితరులు పాల్గొన్నారు.

## ఓగోడు వాసికి ఓయూ డాక్టరేట్

**అబ్బగాని సైదులుగౌడ్‌కు అవార్డు ప్రధానం**



నకిరేకల్ : నల్లగొండజిల్లా నకిరేకల్ మండలం ఓగోడు గ్రామానికి చెందిన అబ్బగాని సైదులు గౌడ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. వర్సిటీ వృక్షశాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఇ.సుజాత మార్గదర్శకత్వంలో 'ఫార్మాకా లాజికల్ స్క్రీనింగ్ ఆఫ్ కోక్యూలస్ హిర్ష్యూటర్స్ అండ్ క్యానికోక్టరీస్ క్లోరిబ ండ' అంశంపై ఆయన ఐదేళ్ల పాటు చేసిన పరిశోధనకు గాను ఆయనకు ఈ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఉన్నత విద్యను ప్రోత్సహిస్తున్న నూజివీడు సంస్థ ఆర్ అండ్ డి డైరెక్టర్ పి. సతీష్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సైదులు గౌడ్‌కు డాక్టరేట్ రావడంపై స్నేహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

